ప్రజాశక్తి
మంగళవారం 20 ఆగష్టు 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



చర్చి సెంటర్‌లో నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ, ఐద్వా నేతలు, విద్యార్థులు

హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని

కదం తొక్కిన విద్యార్థులు

- ఎస్‌ఎఫ్‌ఐ, ఐద్వా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- ఒంగోలు చర్చి సెంటర్‌లో మానవహారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కోల్‌కతా వైద్య కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని విద్యార్థినులు కదం తొక్కారు. ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులు సోమవారం ఒంగోలు నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. స్థానిక చర్చి సెంటర్‌లో మానవ హారంగా ఏర్పడ్డారు. జూనియర్ వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని నినదించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి రిమ్స్ వైద్యశాల వద్ద సమ్మె చేస్తున్న వైద్య విద్యార్థులకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలు, విద్యార్థినులపై అత్యాచారాల సంఖ్య పెరుగుతూ ఉందని, వాటిని కట్టడి చేయాల్సిన స్థానిక ప్రభుత్వాలు సైతం సామాన్యుల మాదిరి నిరసన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బెంగాల్ ▶ 2లో

నిలిచిన ఈవీఎంల వెరిఫికేషన్

- ఈవీఎం ప్యాడ్‌లను లెక్కించాలని కోరిన వైసిపి ప్రతినిధులు
- మాక్ పోలింగ్ మాత్రమే చూపుతామన్న కలెక్టర్
- కలెక్టర్ సూచనపై అభ్యంతరం తెలిపి.. బయటకు వచ్చిన ప్రతినిధులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఒంగోలు వైసిపి అభ్యర్థి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నికల కమిషన్‌కు పెట్టిన దరఖాస్తుపై కలెక్టర్ తమీమ్ అన్సారియా సోమవారం నాడు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. వైసిపి, తెలుగుదేశం పార్టీల నుంచి ప్రతినిధులను ఆహ్వానించారు. ఈవీఎంలు భద్రపరిచిన గోదాము వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసీ ఆదేశాల మేరకు ఈవీఎంలలో మాక్‌పోలింగ్ మాత్రమే నిర్వహిస్తామని కలెక్టర్ అన్సారియా వైసిపి ప్రతినిధులకు చెప్పారు. ఇందుకు అంగీకరిస్తే ఈవీఎంల డేటా డిలీట్ చేసి.. మాక్‌పోలింగ్ నిర్వహిస్తామన్నారు. వైసిపి నుంచి హాజరైన లోకేష్‌రెడ్డి, ఓగిరాల వెంకట్రావు, సోమిరెడ్డి అభ్యంతరం చెప్పారు. తెలుగుదేశం నుంచి వెరిఫికేషన్‌కు హాజరైన స్వరూప్ అందుకు సమ్మతం తెలిపారు. కలెక్టర్ సూచనపై వైసిపి ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేసి ప్రక్రియ నుంచి బయటకు వచ్చేశారు. దీంతో వెరిఫికేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. ఎన్నికల అధికారులు చెప్పిన వెరిఫికేషన్ ప్రక్రియ సరైంది కాదని లోకేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తాము ఈవీఎంలో ఉన్న ఓట్లకు, ఈవీప్యాడ్‌లో ఉన్న స్లిప్‌లను లెక్కించి తేడాలు గుర్తించాలని సూచించామన్నారు, అందుకు కలెక్టర్ అంగీకరించలేదు. ఈసీ ఆదేశాల మేరకే మాక్‌పోలింగ్ నిర్వహిస్తామన్నారు. వైసిపి ప్రతినిధుల అభ్యంతరాలను ఈసీ దృష్టికి తీసుకుపోతామన్నారు. ఇదిలా ఉండగా ఈవీఎంలో నమోదైన ఓట్లను, ఈవీఎం ప్యాడ్‌లో స్లిప్‌లను లెక్కించాలని కోరుతూ వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు మంగళవారానికి వాయిదా పడింది.



ఈవీఎంలు భద్రపరిచిన గోదాము వద్దకు వెళుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

అర్జీలు తక్షణమే పరిష్కరించాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాధితుల నుంచి వచ్చిన అర్జీలు తక్షణమే నాణ్యతతో పరిష్కరించి మేలు జరిగేలా చూడాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రాల ద్వారా కలెక్టర్‌కు విన్నవించారు. మొత్తంగా 91 అర్జీలు రెవెన్యూ సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, పోలీస్, సిపిడిసిఎల్, మార్కెటింగ్, పురపాలక శాఖ, ఏపీ వర్ఫు బోర్డ్, నీటిపారుదల, ▶ 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి



డిజిపికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌పి దామోదర్

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

డిజిపి తిరుమలరావు

3లో ▲



అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

అడిషనల్ ఎస్పి విఠలేశ్వర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 36 మంది ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సిహెచ్.సింగయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కదం తొక్కిన విద్యార్థులు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ వైఖరి ఇందుకు అద్దం పడుతోందన్నారు. వైద్య విద్యార్థులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారన్నారు. ఈ ఘటనకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలని, సిబిఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేర పరిశోధన పూర్తి చేయాలన్నారు. నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలని, ఆసుపత్రులలో డ్యూటీలో ఉన్న వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా పసి పాపల నుండి ముసలి వాళ్ళ వరకు అత్యాచార బాధితులు ఉన్నారని, దేశం సిగ్గుతో తలదించుకోవాల్సిన ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఈ ఘటనలకు కారణం అవుతున్న విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని, విచ్చలవిడిగా అమ్ముతున్న మద్యాన్ని నిషేధించాలన్నారు. అశ్లీల చిత్రాలు, వెబ్ సైట్లను నిషేధించాలని, మహిళలను తక్కు వగా చూసే ప్రకటనలు, యాడ్స్‌పై పర్యవేక్షణ ఉండాలన్నారు. నిందితులను వెంటనే శిక్షిం చే విధంగా చట్టాలు ఉండాలని, రాష్ట్రంలో ఈ ఘటనల సంఖ్య పెరుగుతుందని, వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి మాట్లాడి మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థినులు, ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

33 కెవి పేర్నమిట్ట లైన్‌లో చెట్ల కటింగ్ నిమిత్తం ద్వారకానగర్, ఆశ్రమం, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఎండ్లూరు, పరిసర ప్రాంతంలో మంగళవారం ఉదయం 9 నుండి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు డిఇఇ వినయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్ బాబు

'వెలిగొండ'పై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వెలుగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత జగన్‌రెడ్డికి లేదని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేసి పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును పూర్తయినట్లు ఈ ప్రాంత ప్రజలను నమ్మబలకాలని చూశాడని ఎద్దేవా చేశారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద 2019లో రూ.18 లక్షల ప్యాకేజీ ఇస్తామని వెలుగొండ ముంపు నిర్వాసితులకు మాయమాటలు చెప్పి ఇవ్వకుండా ముంచాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు యల్లయ్య, సేవ్యా నాయక్, షేక్ మస్తాన్‌వలి, శనగా నారాయణరెడ్డి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, మంత్రూ నాయక్, చిట్టేల వెంగళరెడ్డి, కందుల నారాయణరెడ్డి, షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు తక్షణమే పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

గృహ నిర్మాణం, చేనేత, దేవాదాయ, పంచాయతీరాజ్, స్కూల్ ఎడ్యుకేషన్ మొదలగు శాఖలకు సంబంధించి నమోదయ్యాయి. కలెక్టర్ తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి పరిశీలన, విచారణ చేయాలంటూ సంబంధిత అధికారులకు పురమాయించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో అలసత్వం చేయరాదని అధికారులకు కలెక్టర్ తెలిపారు. అర్జీలు మీ పరిధిలో పరిష్కారం జరిగితే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకు ఎందుకు వస్తారని కలెక్టర్ ప్రశ్నించారు. అర్జీదారుల సమస్యను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, KAKINADA (MACT)
I.A. No.1045/2024 in M.V.O.P. No. 116/ 2022

Between:
Kannuri Satyavathi ...Petitioner
and
Sayed Haneef Babu and another ..Respondents

To: **Respondent:**
R1: Sayed Haneef Babu, S/o. Mehaboob Shaib, Muslim, aged 42 years, OCC, Driver of APSRTC Bus bearing **AP27 Z 0252**, R/o. D.No.3-45, 1st Lane Singarayakonda, Kandukuru, Prakasam District.

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**29-08-2024** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించ బడును. **(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

కె.బాలవెంకట సుబ్బారావు
అడ్వకేట్, డో.నెం.9-21,
శ్రీనివాస కాలనీ, రమణయ్యపేట, కాకినాడ
సెల్: 9390769675

NOTICE
IN THE COURT OF THE V^th ADDL. DISTRICT JUDGE : GUNTUR
MVOP NO. 768/2023

Between :
Mutthumula Subba Reddy and others ..... Petitioners
And
Abburi Venkata Subbamma and others .... Respondents

R3 : Abburi Venkateswarlu, S/o Ramanaiah, D.No. 10-17, Ayyavari Palli, Nallaguntla Post and Village, Komarolu Mandal, Prakasam Dist.

పై నెంబరు పిటీషన్‌ని పిటీషనర్లు నష్టపరిహారం కోరుచూ ఓ.పి.ని దాఖలు చేసినారు. సదరు ఓ.పి.లో 3వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టువారు ది. 23-9-2024వ తేదీకి వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 23-9-2024

వి.బ్రహ్మారెడ్డి,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్,
గుంటూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO : 621/2021

గురక పెద్ద వెంకటరెడ్డి అలియాస్ వెంకటరెడ్డి ..వాది
వర్సస్
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి ..ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి తండ్రి రంగారెడ్డి,
నివాసం: పాపినేనిపల్లి గ్రామం,
అర్ధవీడు మండలం,ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లయింటు పరిహారం రాగోరి నీపై పై కోర్టులో వాయిదా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 23-08-2024 వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా గానీ, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 19-08-2024 ఇట్లు

శ్రీ భూతపాటి ఐజక్,
వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO : 616/2022

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు గిద్దలూరు
రెప్రజెంటేడ్ బై ఇట్స్ మేనేజర్ .. వాది
వర్సస్
షేక్ ఖాదర్ భాష వగైరాలు .. ప్రతివాదులు

టు,
1వ ప్రతివాది చిరునామా
షేక్ ఖాదర్ బాషా తండ్రి ఖాదర్ వలి,
8వ వార్డు, గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
2వ ప్రతివాది చిరునామా
ఆదిలింగారెడ్డి పార్ధసారథి తండ్రి అలింగ,
రాచర్ల రోడ్డు, గిద్దలూరు గ్రామము,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది బ్యాంకు వారు దావా బాకి రాగోరి ప్రతివాదుల పైన దావా దాఖలు చేసి వున్నారు. శ్రీ కోర్టు వారు మీరు హాజరగుటకు 27-08-24 వ తేదీకి వాయిదా వేసినారు. వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల మీపరోక్షమందు దావా తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ: 19-08-2024 ఇట్లు

వల్లెల వెంకటరామిరెడ్డి,
వాదితరుపు అడ్వకేటు,
గిద్దలూరు
సెల్ నెం **9885927205**

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఏ.ఎస్.నెంబర్ 39/2023

బత్తుల సుశీల మరియు ఇతరులు ...అప్పిలెంట్స్
వర్సెస్
చెన్నుబోయిన సుబ్బులు మరియు ఒకరు ...రెస్పాండెంట్స్.

టు,
2వ రెస్పాండెంట్
అయిన గింజా చిన్న సుబ్బులు, భర్త సింగయ్య
నివాసం జువ్విగుంట గ్రామం, మర్రిపూడి మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

పై అపీలులో మీరు 2వ రెస్పాండ్ అయి ఉన్నారు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది: 30-08 2024న ఉదయం గం.10-30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని మీతరపున లాయర్‌గారి ద్వారా గాని వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలయును. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 30-08-2024
ప్రదేశం : పొదిలి
తేదీ : 20-08-2024 ఇట్లు

బొమ్మరాజు సురేష్ కుమార్,
అడ్వకేట్,
పొదిలి గ్రామం & మండలం,
ప్రకాశం జిల్లా.
సెల్:98662 80305.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO : 1043/2021
in
O.S.NO : 621/2021

గురక పెద్ద వెంకటరెడ్డి అలియాస్ వెంకటరెడ్డి ..పిటిషనర్/వాది
వర్సస్
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి ..రెస్పాండెంట్/ప్రతివాది

టు,
రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి తండ్రి రంగారెడ్డి,
నివాసం: పాపినేనిపల్లి గ్రామం,
అర్ధవీడు మండలం,ప్రకాశం జిల్లా,ఆంధ్రప్రదేశ్.

పై నెంబర్ పిటిషన్ లో పిటిషనర్/ వాది హాలు జప్తి కోరుతూ నీపై పైకోర్టులో హాలు జప్తి పిటిషన్ పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో నీవు పైకోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 23-08-2024వ తేదీ యున్నది నీవు వాయిదా రోజు ఉదయం 10:30 నిమిషాలకి నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 19-08-2024 ఇట్లు

శ్రీ భూతపాటి ఐజక్,
పిటిషనర్/ వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.NO: 57/2022
IN
O.S.NO : 111/2022

ఇప్పల అంజిరెడ్డి ......డిక్రీ హెూల్డర్
V/s
తంబళ్ల శ్రీనివాసరావు ...జె.డి.ఆర్

To
తంబళ్ల శ్రీనివాసరావు తండ్రి వెంకటరత్నం,
కూకట్లపల్లి గ్రామం, బల్లికురవ మండలం,
బాపట్ల జిల్లా.

పై నంబరు E.Pలో మీరు E.P. షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎలాంటి అన్యాకాంతము చేయకుండా నిరోధిస్తూ హైకోర్టు వారు ఆర్డర్ చేసి మీ నోటీసు నిమిత్తం కోర్టు వారు తేది 05-9-2024 కి వాయిదా వేసినారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారు ఎదుట పై తేదిన ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

ఇంటూరి హనుమంతరావు బి.కాం,.బిఎల్.
అద్దంకి డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్,అద్దంకి.
తేది : 20-8-2024 సెల్ నెం : **9849045636**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO : 192/2023

శ్రీరాంశెట్టి పుల్లయ్య ..వాది
వర్సస్
ఇండెల పవన్ కుమార్‌రెడ్డి .. ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
ఇండెల పవన్ కుమార్ రెడ్డి
తండ్రి వెంకటనారాయణ రెడ్డి, మాజీ సైనికుడు,
నివాసం: పచ్చళ్ళ వెంకటాపురం గ్రామం మరియు పోస్ట్, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ : 20-08-24 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ: 19-08-2024 ఇట్లు

పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం **9948897433**

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.NO: 58/2022
IN
O.S.NO: 115/2022

పాలడుగు వెంకట్రావు ...డిక్రీహెూల్డర్
V/s
తంబళ్ల శ్రీనివాసరావు ...జె.డి.ఆర్

To
తంబళ్ల శ్రీనివాసరావు తండ్రి వెంకటరత్నం,
కూకట్లపల్లి గ్రామం, బల్లికురవ మండలం,
బాపట్ల జిల్లా.

పై నంబరు E.Pలో మీరు E.P.షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎలాంటి అన్యాకాంతము చేయకుండా నిరోధిస్తూ హైకోర్టు వారు ఆర్డర్ చేసి మీ నోటీసు నిమిత్తం కోర్టు వారు తేది 05-9-2024 కి వాయిదా వేసినారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారు ఎదుట పై తేదిన ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

ఇంటూరి హనుమంతరావు బి.కాం,.బిఎల్.
అద్దంకి డి.హెచ్.ఆర్ తరఫు అడ్వకేట్,అద్దంకి.
తేది : 20-8-2024 సెల్ నెం : **9849045636**

జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్యను నిరసిస్తూ

ప్రజా సంఘాల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యను నిరసిస్తూ ఎస్‌ఎఫ్‌ఐ, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు మేము నితిన్, ఎన్.భాను తేజ మాట్లాడుతూ కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ వైద్య కళాశాల మెడికో విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిందన్నారు. అర్ధరాత్రి వరకూ విధులు నిర్వర్తించి విశ్రాంతి తీసుకుందామని సెమినార్ హాల్‌కు వెళ్లిన యువతి, ఉదయానికి అర్ధనగ్న దేహంతో శవమై కనిపించింది. ఆమెపై దారుణంగా అత్యాచారం జరిగిందని, శరీరంపై, ప్రైవేటు భాగాలపై గాయాలు అయి రక్తస్రావం జరిగినట్లు పోస్టుమార్టం నివేదిక ద్వారా వెల్లడైనట్లు తెలిపారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగిన దాఖలాలు ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో వైద్య విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కతాటిపైకి వచ్చి విధులను బహిష్కరించి, నిరసన ప్రదర్శనలకు దిగడం ఇటీవల కాలంలో ఇదే ప్రథమమని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న యువ వైద్యురాలిపై అత్యాచారం జరిగిన తీరు, నిందితుడి ఉన్మాద వైఖరి దష్యా ఈ ఉదంతం దేశమంతటినీ కలిసి వేసినట్లు తెలిపారు. నిందితుడిని కఠినంగా శిక్షించడంతోపాటు ఆస్పత్రులలో పని చేసే సిబ్బందికి రక్షణ కల్పించేలా పటిష్టమైన చట్టాలకు రూపకల్పన చేయాలని, కేసును సిబిఐకి అప్పగించాలని వారు కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు జరిగి ఆందోళనలు పెల్లుబికినపుడు పాలకులు నిర్భయ, దిశ లాంటి చట్టాలను తీసుకొస్తున్నట్లు తెలిపారు. నిందితులు ఆర్థికంగా, రాజకీయంగా బలహీనులైతే ఎన్‌కౌంటర్, ఉరితీయటమో చేస్తున్నారే తప్ప మహిళల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టడం లేదన్నారు. తక్షణమే ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు టి.సుభాషిణి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కె. శరత్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సందీప్, యేసు రత్నం, గురువారెడ్డి శ్రీను, నికేష్, గని, కృష్ణ, సాద్విక్ ,ఆనంద్, వెంకటేష్, గౌతమ్, చరణ్, అంకమ్మరావు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్ : శింగరాయకొండ మండలంలోని యానాది కాలనీలకు శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాంచార్లు, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ డిమాండ్ చేశారు. యానాది కాలనీలకు శ్మశాన వాటిక స్థలాలు కేటాయించాలని కోరుతూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శింగరాయకొండ మండలం సోమరాజు పల్లె గ్రామంలోని బక్రాయి గుంట, నరసింహ స్వామి కాలనీల్లో సుమారు 100 కుటుంబాల పైగా యానాదులు జీవిస్తున్నారని తెలిపారు. ఆ గ్రామంలో ఎవరైనా చనిపోతే వారిని పూడ్చి వేసేందుకు స్మశాన వాటికలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. అదే గ్రామంలో సర్వేనెంబర్ 504 లో 2.64 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఆ ప్రభుత్వ స్థలాన్ని అనుకొని 100 యానాది కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. గతంలో ప్రభుత్వం 100 కుటుంబాలకు పట్టాలు ఇచ్చిందని, ఆధారం చేసుకుని ప్రభుత్వం ఖాళీగా ఉన్న 2. 64 ఎకరాల భూమిని శ్మశాన వాటికకు స్థలానికి ఇప్పించాలని కోరారు. యానాదుల ఇళ్ల మీదుగా 33 కెవి విద్యుత్ లైన్ ఉంది, ఈ లైన్‌తో యానాదుల ప్రాణాలకు హాని కలిగే అవకాశం ఉందని, దాన్ని తొలగించాలని కోరారు. . అనంతరం మీకోసం కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను కలిసి అర్జీ అందజేశారు. స్పందించిన జెసి అన్ని సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోటేశ్వరమ్మ, చెంచయ్య, పద్మ, కృష్ణయ్య, రాఘవులు, మాణిక్యమ్మ, అంకమ్మ పాల్గొన్నారు

పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి నాగులుప్పలపాడు : మండల పరిధిలోని నిడమానూరు కూనం రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గ్రంథాయాలానికి మారెళ్ళ విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.25,000 విలువైన పుస్తకాలను సంస్థ చైర్మన్ మారెళ్ళ శ్రీనివాసరావు, ఆయన సతీమణి అనిత బహూకరించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు షేక్ అబ్దుల్ కరీంసాహెబ్‌కు పుస్తకాలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మారెళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ తల్లి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుస్తకాలు భద్ర పరిచేందుకు అవసరమైన అలమారల నిర్మాణాలకు అవసరమైన ఆర్థిక సాయం కూడా అందిస్తానని తెలిపారు. హాస్టల్ విద్యార్థులు 19 మందికి ప్రతినెలా రూ. 600 వంతున ట్యూషన్ ఫీజుని చెల్లిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు వెంకటప్పయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యుల దీక్షలకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యను నిరసిస్తూ ఒంగోలు రిమ్స్ వైద్యశాల ప్రాంగణంలో వైద్యులు, వైద్య విద్యార్థులు చేపట్టిన రిలే దీక్షలకు సిఐటియు ఒంగోలు నగర కమిటీ సోమవారం మద్దతు తెలిపింది. దీక్షలనుద్దేశించి యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తాళ్లూరు వెంకటేశ్వర్లు మాట్లాడారు. వైద్యులపై జరుగుతున్న దాడుల నివారణకు కఠిన మైన చట్టాలు తీసుకు రావాలని కోరారు. కోల్‌కత్తా ఘటనలో నిందితులకు శిక్షపడేలా చూడాలన్నారు. వైద్య రంగంలో పనిచేస్తున్న వైద్యులు, మహిళా వైద్యులు, సిబ్బంది రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు గంటెనపల్లి శ్రీనివాసులు, నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ 78 ఏళ్ల స్వాతంత్రదినోత్సవ సంబరాలు ఓవైపు జరుగుతున్న తరుణంలో మహిళలపైన, చిన్నారులమీద దాడులు రోజు రోజుకు పెరుగుతుండటం దారుణమన్నారు. మహిళలకు పని ప్రదేశాలలో రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కలకత్తా లాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్టాలు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. కలకత్తా ఘటనలో బాధిత వైద్య విద్యార్థినికి న్యాయం కోసం జరుగుతున్న పోరాటాలకు తమ మద్దతు ఉంటుందన్నారు.



మాట్లాడుతున్న తాళ్లూరి వెంకటేశ్వర్లు

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

డిజిపి ద్వారక తిరుమలరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావు సూచించారు. సోమవారం తిరుపతి శ్రీ సిటీ నుంచి విజయవాడకు వెళు తూ మార్గమధ్యలో ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయానికి డిజిపి వచ్చారు. ఈ సందర్భంగా డిజిపికి ఎస్‌పి దామోదర్ పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త హంగులు, అన్ని సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గెస్ట్ హౌస్‌ను డిజిపి పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిపితో జిల్లా ఎస్‌పి జిల్లాలోని భౌగోళిక స్థితిగతులు,శాంతి భద్రతలు, నేరాల నియంత్రణ, పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలు, జిల్లాకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. అనంతరం డిజిపి మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. చెడు నడతకలిగిన వారిలో మార్పు తెచ్చేందుకు సత్ప్రవర్తన కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడంపై డిజిజి జిల్లా ఎస్‌పి, పోలీస్ అధికారులను అభినందించారు. జిల్లాలో సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రకాశం పోలీస్ సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం, కళాశాలలను ఆయా పోలీస్ స్టేషన్లకు సంబంధించిన అధికారులు సందర్శించి విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడం, జిల్లాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకు జిల్లా పోలీసులను ప్రశంసించారు. ప్రకాశం జిల్లా ఎస్‌పిగా దామోదర్ బాధ్యతలు చేపట్టి జిల్లాపై పట్టు సాధించడం, పోక్సో యాక్ట్ కేసులకు సంబంధించి సత్వరమే చర్యలు తీసుకోవడంపై జిల్లా ఎస్‌పి, పోలీస్ డిజిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎఆర్ ఎఎస్‌పి అశోక్ బాబు, ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కెవి. రాఘవేంద్ర, ఐటి కోర్ సిఐ సూర్యనారాయణ, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ భీమా నాయక్, ఆర్‌ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్‌ఎస్‌ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో ఓ పూరిగుడిసె దగ్ధమైంది. ఈ ఘటన యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని వీరాయిపాలెం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తిరుమల రామ సుబ్బయ్య అనే రైతుకు చెందిన పూరి గుడిసె దగ్ధమైంది. ప్రమాదంలో లక్ష రూపాయల డబ్బులు, బంగారం, ఇంటి సామగ్రితో పాటు వ్యవసాయ పనిముట్లు పూర్తిగా కాలిపోయినట్లు బాధిత రైతు రామసుబ్బయ్య తెలిపారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి మల్లవరప్పాడు, శివపురం, గొర్లమిట్ట, మట్టి పాడు గ్రామాలకు చెందిన రైతులు 891 పొగాకు బేళ్లు అమ్మకానికి తెచ్చారు. అందులో 758 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 133 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ. 358, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర కిలో రూ.306-70 పైసలు పలికింది.

కొండెపి : కొండెపి పొగాకు వేలం కేంద్రానికి మూగ చింతల, గుర్రపడియ, నెన్నూరుపాడు, కె.అగ్రహారం, చతుకుపాడు గ్రామాలకు చెందిన రైతులు 1195 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 998 బేళ అమ్ముడు పోయాయి. వివిధ కారణాల 197 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.358, అత్యల్ప ధర రూ.204, సరాసరి ధర రూ.306.41 పైసలు పలికింది.

వైఖానస సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్ వైఖానస సంఘం అభివృద్ధికి, కళ్యాణ మండం నిర్మాణానికి సంఘ సభ్యులంతా కృషి చేయాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు పరాంకుశం కేశవాచార్యులు కోరారు. వైఖానస సంఘం 35వ వార్షికోత్సవం సందర్భంగా మంగమూరు రోడ్డు జాతీయ రహదారి వద్ద ఉన్న సంఘ స్థలం వద్ద సోమవారం శ్రీ లక్ష్మీ హయగ్రీవ శ్రీ వికానసాచార్య స్వామి వార్ల జయంతి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వేద విద్యార్థులు 30 మందికి మెరిట్ సర్టిఫికెట్లు, షీల్డులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో వైఖానస సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎంకె ఆత్రేయ, ఉపాధ్యక్షుడు హరిబాబు, గౌరవాధ్యక్షులు గంజం శ్రీనివాసులు, మూర్తి, ఎంఎ. శేషాచార్యులు, ప్రొఫెసర్ ఆర్ఆర్.చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-కొండెపి : మండల పరిధిలోని కట్టావారిపాలెంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మన ఊరి ఆరోగ్య వికాసం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో ఒంగోలు దేవి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కంకణాల కృష్ణ మోహన్ , పండు తల్లి పిల్లల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పి.హర్షిత , డాక్టర్ పి.హరిప్రసాదరావు, మోహన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కె.సుధాకర్ వైద్యసేవలు అందించనున్నట్లు వారు తెలిపారు. మండల ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

ప్రజాశక్తి-కొండెపి : మండల పరిధిలోని కె.ఉప్పలపాడు గ్రామంలో ప్రైమరీ, సెకండరీ కాంప్లెక్స్ సమావేశాలు సోమవారం నిర్వహించారు. సమగ్రశిక్ష ఒంగోలు అకడమిక్ మానటరింగ్ అధికారి ఎం.రమేష్ ఈ కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. అనంతరం కాంప్లెక్స్ అజెండా గురించి వివరించారు. అనంతరం కొండెపిలోని ప్రభుత్వ స్కూల్‌లో నిర్వహిస్తున్న పాల్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పాల్ ల్యాబ్‌ను వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ వి.సునన్నకుమార్. ఎంఇఓ-2 పి.రామారావు పాల్గొన్నారు.

ఖాతాదారుల మన్ననలు పొందాలి

యూనియన్ బ్యాంకు నూతన బ్రాంచి ప్రారంభోత్సవంలో కలెక్టర్ జెవి.మురళి

ప్రజాశక్తి - చిన్నగంజాం

ఖాతాదారులకు సంతృప్తికరమైన సేవలు అందించి మన్ననలు పొందాలని కలెక్టర్ జెవి మురళి అన్నారు. చిన్నగంజాం సోపిరాలలో యూనియన్ బ్యాంక్ నూతన శాఖను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టమర్లకు సత్వర సేవలు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం చిన్నగంజాం ఎంపిడిఒ కె స్వరూపరాణి రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆయనకు రాఖీ కట్టి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు ఒంగోలు ఆర్ఎం రవికుమార్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ కె రామలింగేశ్వరరావు, బి శ్రీనివాసరావు, బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్ చంద్ర, సర్పంచ్ రాయిని ఆత్మారావు, తహశీల్దారు ప్రభాకరరావు పాల్గొన్నారు.



యూనియన్ బ్యాంక్ బ్రాంచ ప్రారంభిస్తున్న కలెక్టర్ మురళి

స్పందన అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

స్పందన అర్జీలను సత్వరం పరిష్కరించాలని ఆర్‌డిఒ హేల షారోన్ ఆదేశించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఐదు అర్జీలు అందాయని తెలిపారు. చెరుకుపల్లి మండలం ఆరుంబాక గ్రామానికి చెందిన ఏమినేని వెంకటేశ్వర్లు తను అగ్రిమెంట్ రూపేణ కొనుగోలు చేసిన ఇంటిని వేరొకరు వచ్చి దౌర్జన్యంగా తనను ఇంటి నుంచి గెంటివేశారని పేర్కొన్నట్లు తెలిపారు. రేపల్లె పట్టణం 2వ వార్డు ప్రజలు వారి పంట భూములకు సాగునీరు అందకుండా చేస్తున్నారని, తమ పొలాలకు సాగునీరు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారని తెలిపారు. నగరం మండలం గుడివాడ గ్రామానికి చెందిన ప్రజలు తమ పంట పొలాలకు సాగునీరు ఇవ్వాలని కోరారు. నగరం మండలం అల్లపరు గ్రామానికి చెందిన గుత్తికొండ జయంతి బాబు తన పొలంను కొలిచి హద్దులు చూపించాలని కోరారు. చెరుకుపల్లి మండలం కనగాల గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాసిం పంచాయతీ బజారు నుంచి తమ పొలాలకు వెళ్ళు మార్గంలో అక్రమంగా నిర్మాణాలు జరిగి ఉన్నాయని, వాటిని తొలగించాలని కోరారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు తక్షణమే విచారించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపల్లె వేమూరు నియోజకవర్గ ప్రజలు స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



వినతులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ హేలాషారోన్

అత్యాచార నిందితులను అరెస్ట్ చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కలకత్తాలో ఆర్‌జి కార్ హాస్పటల్ డ్యూటీలో ఉన్న డాక్టర్ మౌమితపై హత్యాచారం చేసిన నిందితులను అందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్ డిమాండ్ చేశారు. మహిళకు రక్షణ కల్పించాలని కోరారు. జూనియర్ వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా చావలి సెంటర్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. విద్యార్థులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని ఆరోపించారు. కలకత్తాలో వైద్య విద్యార్థులపై దాడి యావత్ మహిళా లోకంపై జరిగిన దాడిని అభివర్ణించారు. వైద్య విద్యార్థులపై దాడి జరిగితే కనీసం స్పందించాల్సిన కేంద్రం, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం మొదట్లో దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఆరు నెలల ప్రతిపాప నుండి 60ఏళ్ల ముసలి వాళ్ళ వరకు మహిళామీద దాడులు జరుగుతున్నాయని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలని, విద్యార్థులు చదువుకునే పాఠశాలలు, కళాశాలల్లో ఆత్మ రక్షణకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కోరారు. ఆడపిల్లలు వారిని వాళ్లే కాపాడుకునే విధంగా ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో మురుగుడు సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

అనారోగ్యంతో ఆడిటర్ రాము మృతి

ప్రజాశక్తి - అద్దంకి

ప్రముఖ ఆడిటర్ కుందారపు రాము (45) అనారోగ్యంతో సోమ వారం తెల్లవారు జాము న మృతి చెందారు. గత 25ఏళ్ల నుండి పట్టణం లోని దేసు శివ కాంప్లె క్స్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తు న్నాడు. ప్రతి ఒక్కరికి తనదైన శైలిలో సహాయ సహకారాలు అందిస్తూ వచ్చా డు. గత నాలుగు నెలల నుండి అనారో గ్యంతో బాధపడుతూ మృతి చెందడం అధాకరమైన విషయమని స్నేహితులు, బంధువులు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఆయన మృతి చెందిన వార్త తెలుసుకున్న ఆర్యవైశ్య ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్ర మంలో డాక్టర్ కోగంటి రంగారావు, దేసు శివ, కోనేటి శ్రీనివాసరావు, సోమేపల్లి రాము, కెవి రమణ, చిన్ని హనుమ, ఆడితి రామారావు, నాగసూరి హనుమత్ ప్రసాద్, కోటి, కోట శ్రీనివాస్ కుమార్ ఉన్నారు.



కుందారపు రాము (ఆడిటర్)



శాంపిల్ సేకరిస్తున్న అధికారులు

ఎరువుల నమూనాలు సేకరణ

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని పెరవలిపాలెంలో శ్రీ లక్ష్మి శ్రీనివాస సీడ్స్ షాపు నందు ఇటీవల సీజ్ చేసిన ఎరువుల స్టాక్ నుండి నమూనాలు తీసి నాణ్యత ప్రమాణాలు తెలుకోడానికి పరీక్ష నిమిత్తం లేబరటరీకి పంపినట్లు ఎఒ సిహెచ్ సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా ఎరువులు, పురుగు మందులు విక్రయించే డీలర్‌పైన బాపట్ల జాయింట్ కలెక్టర్ కోర్టులో6ఎ కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెరవలిపాలెం విఆర్‌ఓ రత్న ప్రసాద్, విఎఎలు నాగూర్ వలి, ఎంపీఈఒ అరవింద్, మధ్యవర్తులు నాగేశ్వరరావు, వీరబాబు, వాసు పాల్గొన్నారు.



రేణింగవరం ఎస్ఐను కలిసిన టిడిపి దళిత నాయకులు

ఎస్ఐను కలిసిన నాయకులు

ప్రజాశక్తి - పంగులూరు

రేణింగవరం ఎస్ఐ బి వినోద్ బాబును తెలుగుదేశం దళిత నాయకులు సోమవారం కలిశారు. ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఆయనను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. దళితుల సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. దళితులపై కఠినంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకొని దళితులకు రక్షణ కల్పించాలని కోరారు. ఎస్ఐని కలిసిన వారిలో తెలుగుదేశం ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కొలకలూరి వెంకటరావు, మండల ప్రధాన కార్యదర్శి ఉన్నం రవికుమార్, రాధాకృష్ణమూర్తి, రేణింగ వరం మాజీ సర్పంచ్ అమర్లపూడి ఏసోబు (చిన్న) ఉన్నారు.



జనరేటర్ ప్రారంభిస్తున్న సుబ్బారావు, వింజావలి దంపతులు

దేవాలయానికి జనరేటర్ బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి మండలంలోని తిమ్మాయపాలెంకు చెందిన కూకట్ల సుబ్బారావు, వింజావలి దంపతులు తమ కుమారుడు శ్రీనివాసరావు సొంత నిధులతో రూ.7లక్షల విలువైన 125కెవి జనరేటర్‌ను దేవస్థాన సహాయ కమిషనర్ సుభద్రతో కలిసి సోమవారం ప్రారంభించారు. అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జనరేటర్‌కు సంబంధించిన విద్యుత్ ప్యానెల్ బోర్డుకు అవసరమైన నగదును పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామానికి చెందిన దండ బ్రహ్మానందం, లక్ష్మీరాజ్యం అందజేశారు. జనరేటర్‌కు సంబంధించిన షెడ్డు దేవస్థానం విధులతో ఏర్పాటు చేసినట్లు సహాయ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, మల్లిపెద్ది శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాసరావు, మల్లాది సుబ్బారావు పాల్గొన్నారు.



శ్రీవారి దర్శనంలో ఎమ్మెల్యే కొండయ్య, దంపతులు

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చీరాల

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య, సతీమణి మద్దులూరి బాలకొండమ్మ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో సోమవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారి దర్శనంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కౌతరపు జనార్ధనరావు, మాజీ ఎంపిటిసి సిద్ది బుచ్చేశ్వరరావు తదితరులు ఉన్నారు.



చీరలు అందజేస్తున్న శివరాం ప్రసాద్

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రాఖీ పండుగ సందర్భంగా పసుపులేటి కుటుంబ సభ్యులు 20మంది పంచాయితీ మహిళ కార్మికులు, వృద్దులకు సోమవారం చీరలు బహుకరించారు. పసుపులేటి శివరాం ప్రసాద్, ధర్మ, ఆంజనేయులు, భాస్కరరావు వీటిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు రక్షాబంధన్ ప్రాధాన్యతను మహిళలకు వివరించారు. కార్యక్రమంలో పసుపులేటి మహిళా మణులు భారతి, ఉమా, నాగలక్ష్మి, కృష్ణకుమారి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్

పిఎం ఆవాస్ యోజనపై అవగాహన

ప్రజాశక్తి - వేమూరు

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి పథకం గురించి వివరించారు. పథకాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు సుశీల, వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బట్టిప్రోలు ఎస్ఐగా శివయ్య

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నూతన ఎస్ఐగా ఎం శివయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీలో భట్టిప్రోలు బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాసరావు సూళ్లూరు పేటకు బదిలీ కాగా ప్రకాశం జిల్లా కొరిశపాడులో పనిచేసిన శివయ్య భట్టిప్రోలుకు వచ్చారు. ఆయనకు పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా అండ ఆర్డర్ పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. ఎక్కడైనా అసాంఘిక ఘటనలు, జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఎస్ఐ శివయ్య

యువతకు నైపుణ్య శిక్షణ లేదా..?

- మూతపడిన వైటిసి
- వలసబాటలో గిరిజన యువత
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా గత టిడిపి ప్రభుత్వ హయాంలో యర్రగొండపాలెంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటిసి)ను ఏర్పాటు చేశారు.కొంతకాలంగా నైపుణ్య శిక్షణ తరగతులు లేక యూత్ ట్రైనింగ్ సెంటర్ వెలవెలబోతోంది. భవనాలు నిరుపయోగంగా మారాయి. టిడిపి ప్రభుత్వ హయాంలో ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహించారు. గిరిజన యువతకు కంప్యూటర్, హోటల్ మేనేజ్‌మెంట్, టైలరింగ్, ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. 2014 నుంచి 2019 వరకు గిరిజన యువతకు ఉపాధి శిక్షణ తరగతుల నిర్వహణతో వైటిసి కళకళలాడింది.

రూ. మూడు కోట్ల వ్యయంతో..

యర్రగొండపాలెంలో రూ. మూడు కోట్ల వ్యయంతో యూత్ ట్రైనింగ్ సెంటర్ భవనాలు నిర్మించారు. వైటిసిల నిర్వహణ, అందులో పని చేస్తున్న ఉద్యోగుల జీతాల కోసం ట్రైకార్ నిధులను వినియోగించేవారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు రోజుకు రూ.160 చొప్పున అందజేసేవారు. రెండు నెలల కాలం శిక్షణ ఉండేది. శిక్షణ నిర్వాహణలకు రూ.10 వేలు చొప్పున వేతనం చెల్లించేవారు. శిక్షణ కోసం కంప్యూటర్లు, కుట్టు మిషన్లు ఏర్పాటు చేశారు.

ఐదేళ్లుగా మూత..

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది పాటు వైటిసిల నిర్వహణ సక్రమంగా సాగింది. ఆ తర్వాత కరోనా మహమ్మారి రావడంతో శిక్షణ నిలిపివేశారు. కోవిడ్ తగ్గుముఖం పట్టినా శిక్షణ కేంద్రం తిరిగి ప్రారంభించలేదు. ఐదేళ్లుగా ఉపాధి శిక్షణ లేక నిరుద్యోగ గిరిజన యువత నిరాశలో ఉన్నారు. ప్రస్తుతం రూ. మూడు కోట్ల వ్యయంతో నిర్మించిన భవనాలు బోసిపోయి దర్శనమిస్తున్నాయి. గిరిజన యువతకు ఉపాధి శిక్షణ లేకపోవడంతో వలసలు వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొంది.



మూడపడిన యూత్ ట్రైనింగ్ సెంటర్

గిరిజన యువత అధికంగా ఉన్నా..

వైటిసిలలో ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహించడంలో గత వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించింది. జిల్లాలోనే అత్యంత వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎక్కువ మంది గిరిజన యువకులు పది, ఇంటర్మీడియట్, డిగ్రీ చదువులతో ఆపేసి ఖాళీగా ఉంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక, ప్రయివేటు ఉద్యోగానికి వెళ్లడానికి తగిన నైపుణ్యం లేక నిరుద్యోగ యువకులు వ్యసనాలకు బానిసలుగా మారు తున్నారు. నాటుసారా తయారీ, విక్రయాలలో మునిగిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వైటిసికి పూర్వవైభవం వస్తుందనే ఆశతో గిరిజన యువకులు ఎదురు చూస్తున్నారు.

యువతకు తప్పని వలసలు

మండ్ల హనుమయ్య, మిల్లంపల్లి



వైటిసిలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేకపోవడంతో శిక్షణ కరువైంది. గిరిజన ప్రాంతంలో యువత ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొంది. గిరిజన యువతకు ప్రభుత్వం నుంచి భరోసా కరువైంది. దీంతో యువత వలబాట పడుతున్నారు.

గిరిజన యువతకు ఉపాధి శిక్షణ ఇవ్వాలి

చెవుల అనిల్,పందివానిపల్లి



రాష్ట్ర ప్రభుత్వం వైటిసిలను తిరిగి ప్రారంభించి గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధిలో శిక్షణ ఇవ్వాలి. యర్రగొండపాలెంలో ఏర్పాటు చేసిన వైటిసి ఐదు మండలాల్లోని గిరిజన యువతీ యువకులకు ఎంతో ఉపయోగకరం. శిక్షణ పొందడం ద్వారా వీరికి ఉపాధికి అవకాశం కలుగుతుంది.

విద్యార్థులను తీర్చిదిద్దాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-ఉంగుటూరు

విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చుకునే విధంగా తీర్చిదిద్దాలని ఎంఇఒ బి. నాగేంద్రవదన్ ఉపాధ్యాయులకు సూచించారు. జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైమరీ కాంప్లెక్స్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ విద్యార్థుల్లో ఆలోచన రేకెత్తించే విధంగా విద్యనందించాలన్నారు. అందుకు సంబంధించిన కృత్యాలను ఉపాధ్యాయులు తయారు చేసుకొని తరగతి గదులలో ప్రదర్శించాలన్నారు. విద్యార్థులను ఉత్తేజవంతులుగా తీర్చి దిద్దాలని కోరారు. ఇచ్చిన ఎజండా ప్రకారం పాఠశాలలో చేయిస్తున్న యాక్టివిటీస్ గురించి కాంప్లెక్స్‌లో సమగ్రంగా చర్చించాలన్నారు. ఈ చర్చల్లో ఉపాధ్యాయులందరూ ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దిపాడు ఎస్ఐగా శివరామయ్య

ప్రజాశక్తి-మద్దిపాడు



మద్దిపాడు ఎస్ఐగా బి. శివరామయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు విఆర్ నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ మహేష్ విఆర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివరామయ్యను స్థానిక పోలీసు సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తాను ప్రజలకు అందు బాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వీధుల్లో

కుక్కల స్వైరవిహారం

- భయాందోళనలో ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ, మూలగుంటపాడు గ్రామ పంచాయతీల్లో కుక్కలు స్వైర్య విహారం చేస్తున్నాయి. నిత్యం రహదారులపై సంచారిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ రెండు పంచాయతీల్లోని రహదారులపై నిత్యం ప్రజలు అనేక పనుల మీద రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో రహదారులు రద్దీగా ఉంటాయి. జన రద్దీ ఉంటే వీధుల్లో కుక్కలు హల్‌చల్ చేస్తున్నాయి. అయినప్పటికీ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే కుక్కల విషయంలో తమ జోలికి రావద్దు అంటూ అధికారులు తప్పించుకుంటున్నారు. గతంలో కుక్కలు, కోతులు పట్టుకునేందుకు గ్రామ పంచాయతీ అధికారులు సిద్ధం అయ్యారు. కొందరు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ కోతులు, కుక్కలను పట్టుకోవద్దు అంటూ గ్రామపంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు కుక్కలను పట్టుకోవాలా, వద్దా అని అర్థం కాక డైలమాలో పడ్డారు. ఈ రెండు గ్రామపంచాయతీల్లో ఎక్కడా చూసి కుక్కలు డజన్ల కొద్ది రహదారులపై సంచారిస్తూ అటువైపుగా వచ్చే చిన్నారులు, మహిళలపై హల్‌చల్ చేస్తున్నారు. తమ పిల్లలపై కుక్కలు ఎక్కడ దాడి చేస్తాయోనని విద్యార్థుల తల్లిదండ్రులు హల్‌చల్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి కుక్కల బెడద నుంచి తమకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



ఓ వీధిలో సంచరిస్తున్న కుక్కలు



గుంపులు, గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

'ఆయ్' విజయోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సంచలనాత్మక బ్లాక్ బస్టర్ మూవీ 'ఆయ్' చిత్రం హీరో నార్నె నితిన్ ఒంగోలు వస్తున్న సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో ఆయన మిత్రుడు మారెళ్ల అశోక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విజయోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివం శరణాలయంలోని వద్ధులకు మూడు పూటలా పౌష్టికారంతో కూడిన భోజనం అందజేశారు. అదే విధంగా శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా నగరంలో అనాధలు, యాచకులు, పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ నటులు దన్నారపు మస్తాన్‌రావు మాట్లాడుతూ హీరో నితిన్ యువతను ఆకర్షించే విధంగా మంచి చిత్రాలు తీస్తున్నారన్నారు. ఆయ్ సినిమా అందరికీ నచ్చే విధంగా ఉందని అందుకే సినిమా బ్లాక్ బస్టర్ అయిందని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అని, అందరూ ఆయ్ చిత్రం చూసి ఆదరించాలని కోరారు. ప్రజా కవి డాక్టర్ మొగిలి దేవప్రసాద్ మాట్లాడుతూ ఆయ్ సినిమా చాలా బాగుందన్నారు. హీరో నితిన్ ఒంగోలు రవి ప్రియమాల్‌కి వస్తున్న సందర్భంగా సేవా కార్యక్రమాల ద్వారా అనాధలకు అన్నదానం ఏర్పాటు చేసి మానవత్వం చాటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, శివం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొల్లపూడి శ్రీహరి, భారత ప్రజాతంత్ర యువజన సంఘం నాయకులు అవిశా హరీష్, కొమ్మి శ్రీనివాసరావు, చిన్ని పాల్గొన్నారు.



చెట్లకు రాఖీలు కడుతున్న విద్యార్థులు

చెట్లకు రాఖీలు కట్టిన విద్యార్థులు

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ కట్టా రామకోటేశ్వరరావు డిగ్రీ కళాశాల్లో వృక్ష శాస్త్ర విభాగం, ఎకో క్లబ్, ఇన్ క్లోజివ్ సెంటర్లు సంయుక్తంగా సోమవారం రాఖీ పండుగ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల చేత వినూత్నంగా చెట్లకు మర్యాద పూర్వకంగా రాఖీలు కట్టించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి మోహనరావు, వృక్ష శాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ రాజశేఖర్, మస్తాన్‌వలి, వి రామకృష్ణ పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న ఎడిఎ ఎన్ మోహనరావు

వెదపద్ధతిలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని కొత్తపాలెం, చేరుకురు, రమనాయ పలెం రైతు సేవా కేంద్రాలను, వరి వెద పొలాలను ఎడిఎ ఎన్ మోహనరావు పరిశీలించారు. రైతులకు వెద పద్ధతిలో సాగు ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. ఈ పద్ధతిలో ఎకరాకు 15కేజీల విత్తనం సరిపోతుందని తెలిపారు. వరి వెద పెట్టిన వెంటనే కలుపు మందులు పిచికారీ చేయాలని తెలిపారు. ఏకరాకు 400ఎంఎల్ ప్రెటలీచర్ కలుపు మందును పిచికారీ చేయాలని తెలిపారు. వరిపైరు 25 రోజులపుడు ఎకారాకు 100ఎంఎల్ నామినీ గోల్డ్ కలుపు మందు పిచికారీ చేయాలని తెలిపారు. వెద పద్ధతిలో పైరు 10 రోజులు ముందే కోతకు వస్తుందని తెలిపారు. ఆయన వెంట విఎఎలు, రైతులు ఉన్నారు.



కొమ్మాలపాడు వీధుల్లో చేరిన మురుగునీళ్లు

వీధుల్లో మురుగునీరు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొమ్మాలపాడులో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. వీధుల వెంట మురికి కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇండ్లలోని మురికి నీరంతా వీదుల్లో నిలిచి దుర్వాసన వెదజల్లుతుంది. అదే మురికి నీటిలో వెళుతున్న వాహనాలతో నీరు చిమ్మి పాదచారులపై పడుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధుల్లో మురికి నీరు తిష్ట వేయడంతో కొందరికి విష జ్వరాలు సోకి మంచాన పడుతున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సంక్రమించే కాలం కావడంతో పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండడంతో పాటు పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది. గ్రామంలో 5వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. గ్రామంలో పంచాయతీ అధికారులు గానీ, సర్పంచి గాని వీధుల వెంట ఎటువంటి బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చల్లడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో పేరుకుపోయిన పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గొట్టిపాటి చొరవతో రూ.15లక్షల వైద్యసాయం

ప్రజాశక్తి - అద్దంకి

బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రామాంజనేయులు అనే వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.15లక్షలు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సోమవారం అందజేశారు. చెరువుకొమ్ముపాలెంకు చెందిన రామాంజనేయులు ఈ ఏడాది జనవరిలో క్యాన్సర్ బారిన పడ్డారు. సుమారు ఆరు నెలలు పాటు నిర్విరామంగా చికిత్స చేయించుకున్నారు. అనంతరం వైద్య ఖర్చులకు సరిపడా డబ్బు లేక పోవడంతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను ఆశ్రయించారు. సీఎంఆర్ఎఫ్ నుంచి వైద్య ఖర్చులకు సాయం అందించాలని కోరారు. రామాంజనేయులు ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సీఎంఆర్ఎఫ్‌కు ధరకాస్తు చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.15లక్షలు సంబందీకులకు సచివాలయంలోని తన ఛాంబర్లో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అండగా ఉంటుందని తెలిపారు. తమ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వీలైనంత ఎక్కువ వైద్య సేవలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీనితో పాటు ఎన్‌టీఆర్ వైద్య సేవ పథకం కింద సేవలు పొందే వారికి ప్రభుత్వం రూ.25లక్షల వరకూ చెల్లిస్తుందని వివరించారు. ఒక కుటుంబం ఏడాదిలో రూ.25లక్షల వరకూ ఉచితంగా వైద్యాన్ని పొందవచ్చని పేర్కొన్నారు.



వైద్యానికి రూ.15లక్షలు పత్రాన్ని అందిస్తున్న గొట్టిపాటి

మంచం పట్టిన కూకట్లపల్లి వాసులు



మందులు పంపిణీ చేస్తున్న ఆరోగ్య వేదిక కార్యకర్తలు

హోమియో మందులు పంపిణీ చేసిన ప్రజారోగ్య వేదిక కార్యకర్తలు

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని కూకట్లపల్లి సంఘం కాలనీలో విష జ్వరాలు ప్రభలాయి. కాలనీలో ప్రజలు జ్వరంతో బాధపడుతున్నారు. రోజువారీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే పేద కుటుంబాలు చికెన్ గునియా వంటి విష జ్వరాలతో మంచం పట్టారు. ప్రతి ఇంటిలో ఒకరు ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. ఈపాటికే ఆర్ఎంపీ వైద్యులు పలువురికి సెలైన్లు పెట్టి వైద్య సేవలు అందిస్తున్నారు. అయినప్పటికీ ఒకళ్ళ తర్వాత ఒకరికి జ్వరాలు, ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, దద్దుర్లు, మొఖం నల్లగా మారిపోవటం వంటి లక్షణాలతో సతమతం అవుతున్నారు. ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పరిశీలించి వెళుతున్నారే తప్ప ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రత్యేక వైద్య సహాయం చేపట్టలేదు. ప్రజారోగ్య వేదిక కార్యకర్తలు ఆదివారం రాత్రి కాలనీలోని ప్రతి కుటుంబాన్ని పరిశీలించారు. జ్వరపీడితుల లక్షణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఉచితంగా హెూమియో మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెూమియో వైద్యులు డాక్టర్ కావూరి రఘు చందు మాట్లాడుతూ ఇవి వైరల్ జ్వరాలు అని, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి, ఒకరి తరువాత మరొకరికి విస్తరించే ప్రమాదం ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 100 మందికి హెూమియో మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాతావరణంలో మార్పులతో వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న పరిస్థితుల్లో విషజ్వరాలు విస్తరించకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి జ్వర పీడితులకు వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కాటూరి నర్సయ్య, సంఘ బాధ్యులు పి రమణయ్య, బి ఏడుకొండలు, సింగరకొండ పాల్గొన్నారు.



జ్వరాలతో మంచంపట్టిన కాలనీ ప్రజలు

పంచాయతీ నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి - కొల్లూరు

నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చూస్తుందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి హయంలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పుష్కరాల కాలంలో వేసిన రోడ్లు తప్ప ఇప్పటి వరకు అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని అన్నారు. ఒక్క ఛాన్స్ అని జగన్మోహన్‌రెడ్డికి అధికారమిస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని ఆరోపించారు. అందుకే ప్రజలు ఎన్డీఎ కూటమికి 164 సీట్లలో గెలిపించారని అన్నారు. తనను 22వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, జనసేన అధ్యక్షులు చలమయ్య, సర్పంచ్ రమావత్ విజయ్ నాయక్, తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



పంచాయితీ భవనాన్ని ప్రారంభిస్తున్న నక్క ఆనందబాబు

ప్రణాళికాబద్ధంగా బోధించాలి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సోమవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఎంఇఒ బి సుధాకర్ మా ట్లాడారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠ్య ప్రణాళికను దగ్గర ఉంచుకొని తరగతి గదిలో బోధన చేయా లన్నారు. యుడిఎస్‌లో వున్న ఎన్రోల్మెంట్ ప్రకారం విద్యార్థులు హాజరయ్యేటట్లు చూడవలసిన బాధ్య త ఉపాధ్యాయులదే అన్నారు. అకడమిక్ గ్రేడింగ్ రిజిస్టర్ ప్రతి పాఠశాల్లో ఉండాలని అన్నారు. విద్యార్థుల స్థాయిల ఆధారంగా గ్రూపులుగా చేసి తెలుగు, గణితం బోదించాలని అన్నారు. ప్రతి పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అమలు చేయాలని సూచించారు. విద్యా ప్రవేశ్ 90రోజుల కార్యక్రమంలో భాగంగా 1వ తరగతి విద్యార్థులను సంసిద్ధులు చేయాలని చెప్పారు. 2026 – 27 నాటికి 6 నుంచి 8 ఏళ్ల పిల్లలకు అన్ని విషయాల్లో సర్వతో ముఖాభివృద్ధి జరగాలని చెప్పారు. ఉపాధ్యాయులు పిల్లల వర్క్ బుక్స్, నోట్ బుక్స్ కలెక్షన్ చేయాలని చెప్పారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ పి గంగాధర్, సిఆర్పి రమేష్ పాల్గొన్నారు.



స్కూల్ కాంప్లెక్స్‌లో మాట్లాడుతున్న ఎంఇఒ సుధాకర్

పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి - రేపల్లె

రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని భవిత ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పాఠశాల నందు రాఖీ పౌర్ణమి వేడుకలను పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. భవిత స్కూల్లో ప్రత్యేక అవసరాలు గల చెవిటి, మూగ, దివ్యాంగుల పిల్లలకు స్వీట్స్, బిస్కెట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఎంఇఒ ఎ రత్నశ్రీధర్, ఎంపిడిఒ ఎ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాఖి పండుగను దివ్యాంగులైన చిన్నారుల సమక్షంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆదర్శ వేదిక కన్వీనర్ కిషోర్ బాబును అభినందించారు. కార్యక్రమంలో భవిత స్కూల్ ప్రిన్సిపాల్ అనురాధ, ఆదర్శ వేదిక సభ్యులు కె వెంకటేశ్వర్లు, నటరాజ్, సాంబశివరావు, రత్నరాజు, రాజబాబు, రాంబాబు పాల్గొన్నారు.

రేపల్లె : శ్రావణ పౌర్ణమిని సందర్భంగా హారతులు, రక్షాబంధన్ సోమవారం ఘనంగా నిర్వహించినట్లు జంజనం హేమశంకరరావు తెలిపారు. సహా కన్వీనర్ జంగం శ్యాంప్రసాద్, మోపిదేవి శ్రీనివాసరావు, పేరం కోటేశ్వరరావు, కాళేపల్లి గౌరీశంకర్, శొంఠి బాబురావు, చింతల మురళీకృష్ణ, అక్కల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

చీరాల : సోదరీ, సోదరుల అనుబంధాలకు ప్రతీక రాఖీ పండుగ సందర్భంగా అన్న చెల్లిళ్ళు, అక్క, తమ్ముళ్ళు రాఖీలు కట్టి అనుబంధాన్ని చాటారు. వయసుతో సంబంధం లేకుండా ఎంతో ఆనందంగా రాఖి పండుగ చేసుకున్నారు. కొందరు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి సోదరీ, సోదరులు ప్రేమను పంచారు.



అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు సోఫియా ఏంజెల్

బ్లాక్‌లో డిఏపి, యూరియా విక్రయాలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో డిఏపి, యూరియా తోపాటు కాంప్లెక్స్ ఎరువులు ప్రస్తుతం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. గత పది రోజుల వరకు వ్యవసాయ శాఖ నిల్వలు అందుబాటులో ఉన్నాయని ప్రకటించింది. వివిధ రకాల ఎరువులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రస్తుతం సాధారణ వ్యాపారులతోపాటు హెూల్‌సేల్ వ్యాపారులు, ఎరువుల తయారీ సంబంధించి సప్లై చేసే కంపెనీలు కుమ్మక్కై కృత్రిమ కొరత సృష్టించి రైతుల వద్ద ఎంఆర్‌పి కన్నా అందనపు ధరలకు అమ్మకాలు కొనసాగిస్తున్నారు.

రైతు అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు

తొలకరి ఆరంభమై పత్తి విత్తనాలు విత్తటంతోపాటు వివిధ రకాల పైర్లు సాగు చేశారు. ఖరీఫ్‌లో భాగంగా కృష్ణ డెల్టా కింద మాగాణి సాగు ప్రకాశం జిల్లా కన్నా ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే ముందస్తుగా మొదలు పెడతారు. బాపట్ల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఈపాటికే వరి విత్తనాలు దుక్కుల్లో ఎదబెట్టటం, నాట్లు వేయటం చాలా వరకు పూర్తి అయ్యాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ ఖరీఫ్ పంటలు కొన్ని చోట్ల సాగు చేశారు. వేసిన పైర్లుకు నెల రోజుల సమయం అవ్వడంతో వాటికి మొదటి విడత ఎరువులు వెదజల్లే అదును ప్రారంభమైంది. దీనితో రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారులు ఎరువులను ఎంఆర్‌పి కన్నా అదనపు ధరలకు గత పది రోజులుగా అమ్ముతున్నారు. వాటి ధరలు రోజు రోజుకు కంపెనీ నాణ్యతను బట్టి వ్యాపారులు పెంచుతూ పోయారు. దీనికితోడు సాగర్ డ్యామ్ నిండు కుండలా ఉండటంతో ప్రకాశం జిల్లాలో గతేడాది మగాణి సాగుకు నోచుకోని పొలం ఈ ఏడాది మగాణి సాగు చేయటానికి రైతులు ఉపక్రమిస్తున్నారు. రైతుల అవసరాన్ని పసిగట్టిన వ్యాపారులు ఈపాటికే బ్లాక్‌లో ఎరువులు అమ్ముతున్నారు. డిఏపి బస్తా రూ.1350 ఉండగా ప్రస్తుతం రూ.1450కి కంపెనీని బట్టి బస్తాకు రూ.80నుంచి రూ.100పైన వసూలు చేస్తున్నారు. యూరియా బస్తా రూ.260 నుంచి కంపెనీని ప్రాంతాన్ని బట్టి రూ.270లోపు ఉండగా ప్రస్తుతం బస్తా రూ.300 వరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి తోడు డిఏపి, యూరియా కొంటే రెండు బస్తాలకు మరొక బస్తాల కాంప్లెక్స్ ఎరువులు తీసుకోవాలని షరతు విధిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

చోద్యం చూస్తున్న అధికారులు

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బాపట్ల, పెద్ద నందిపాడు, తెనాలి తదితర ప్రాంతాల్లో గత 15రోజుల నుంచి అదనంగా వ్యాపారులు బ్లాక్‌లో ఎరువుల విక్రయిస్తున్నారు. ప్రకాశం జిల్లాలో గత పది రోజుల నుంచి బ్లాక్‌లో ఎరువుల అమ్మకం ప్రారంభించారు. ఎరువులు అదనంగా అమ్మితే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ అధికారులు చేస్తున్న ప్రకటనలు తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం చర్యలు చేపట్టడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యాపార సంఘాలు, అధికారులతో కలిసి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు అంటున్నారు. వ్యవసాయ శాఖ, స్థానిక నాయకులు, అధికారులు స్పందించి ఎంఆర్‌పి ధరలకు ఎరువులు అమ్మే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

వరుసగా మూడో రోజులు బ్యాంకు సెలవులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఈనెల 24నుంచి వరుసగా మూడు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు వస్తున్నాయి. 24న రెండవ శనివారం, 25న ఆదివారం, 26న శ్రీకృష్ణాష్టమి పండుగ కావడంతో సెలవు వచ్చింది. కావున బ్యాంకు ఖాతాదారులు 23లోపే బ్యాంకు సంబంధిత లావా దేవీలు పూర్తి చేసుకోవాలని సంబంధిత బ్యాంకుల అధికా రులు తెలిపారు. ఆగస్టు నెలలో 1నుంచి నెల ఆఖరి వరకు పది రోజులు బ్యాంకులకు సెలవులు వచ్చాయి.

ఫ్లెక్సీలు తొలగించాలి

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పబ్లిక్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్ పేర్కొన్నారు. సెంట్రల్ మీడియన్స్, ఇతర పబ్లిక్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించాలని ఈనెల 14న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం స్వచ్ఛందగా ఫ్లెక్సీలు తొలగించకపోతే తమ సిబ్బంది తొలగిస్తారని, చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

నిరుద్యోగులకు శిక్షణ

ప్రజాశక్తి - చీరాల

స్థానిక వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల్లో ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎపిఎస్ఎస్‌డిసి ఆద్వర్యంలో నిరుద్యోగ యువతకు కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ – నాన్ – వాయిస్, ఉచిత టైలరింగ్ శిక్షణను ఈ నెల 26 నుంచి నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోలని కోరారు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన సర్టిఫికెట్‌తో పాటు అర్హతను బట్టి వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఐటిఐ, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ ఆపైన చదివి పాసైన, ఫెయిలైన యువతీ యువకులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఏడు నుండి 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పాస్, ఫెయిలైన 18 నుండి 35ఏళ్లలోపు మహిళలకు 3 నెలలు పాటు టైలరింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 నుండి 5 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు కో ఆర్డినేటర్ ఎం హారిక 79814 43777 నంబర్లో సంప్రదించాలని కోరారు.

లక్ష తమలపాకులతో పూజలు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ క్షేత్రంలో కొలువైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి సోమవారం పౌర్ణమి సందర్భంగా లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉభయ దాతలుగా ఒంగోలు వాస్తవ్యులు నాగార్జున కన్స్ట్రక్షన్స్ ప్రోప్రైటర్ శ్రీనివాసరావు నిర్వహించారు. వేదపండితులు భక్తులను ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

వివిఎం బ్రోచర్ ఆవిష్కరణ



వివిఎం బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - చీరాల

కేంద్ర ప్రభుత్వ సంస్థలైన జాతీయ విద్యా పరిశోధన, శిక్షణా సంస్థ, విజ్ఞాన భారతి సంస్థల ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సైన్స్ ప్రతిభ అన్వేషణ పరీక్ష విద్యార్థి విజ్ఞాన్ మంథన్ (వివిఎం) బ్రోచర్‌ను కొత్తపేట జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సోమవారం జోనల్ కో అర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, హెచ్ఎం గుమ్మా శ్రీనివాసరావు, కౌశల్ కో అర్డినేటర్ పి పూర్ణ చంద్రరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భానుచంద్ర మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు వారి ఇంటి నుండే ఆన్లైన్ విధానంలో ఇంటి వద్ద నుండీ లేదా పాఠశాల నుండే వ్రాయ వచ్చని అన్నారు. 6నుండి 10, 11వ తరగతి చదువు తున్న విద్యార్థులు అందరూ వ్రాయవచ్చని అన్నారు. ఇంగ్లీష్, తెలుగు, హిందీ, ఇతర భారతీయ భాషల్లో ఉంటుందన్నారు. విద్యార్థుల తరగతుల గణితం, సైన్స్, వివిఎం నిర్దేశించిన స్టడీ మెటీరియల్ ఆధారంగా పరీక్ష రాయవచ్చని అన్నారు. అక్టోబర్ 23 లేదా 27తేదీల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల సమయంలో 90 నిమషాలు మాత్రమే రాయాలని అన్నారు. ప్రతి విద్యార్థి పరీక్షకు ఒక సారి మాత్రమే లాగిన్ అవటానికి అవకాశం ఉంటుందన్నారు. విజేతలకు ఇచ్చే పురస్కారాలు పాఠశాల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఉంటాయని అన్నారు. భాస్కర స్కాలర్షిప్ ప్రోగ్రామ్ తీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నెలకు రూ.2వేల ఉపకార వేతనం సంవత్సరం పాటు ఇవ్వనున్నట్లు తెలిపారు. రూ.200 పరీక్ష రుసుం చెల్లించి సెప్టెంబర్ 15లోపు రిజిస్టేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర వివరాలకు వివిఎం.ఓ.ఆర్.జీ.ఇన్ వెబ్‌సైట్ నుండీ పొందవచ్చని తెలిపారు. లేదా వివిఎం జోనల్ కో అర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తిని సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సికిందర్ మీర్జాన్, ఎవి సుబ్బారావు, రమణి పాల్గొన్నారు.

వృద్ధుడికి రక్షణ కల్పించిన సాంబశివరావు

ప్రజాశక్తి - వేమూరు

ఈనెల 8న కొత్తపేట పోలీసు స్టేషన్ నుండి హెడ్ కాని స్టేబుల్‌గా పనిచేస్తున్న కోటేశ్వం‌రావు తనకు ఫోన్ చేసి ఒక వృద్ధుడిని ఆశ్రమంలో చేర్పించ మని కోరినట్లు సహృదయ ఫౌండేషన్ అధినేత సాంబశివ రావు తెలిపారు. ఆ వృద్ధుడు పోలీసు స్టేషన్ పక్కనే ఉండుటం వలన తాను అక్కడికి వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. అతను కదలలేని స్థితిలో ఉన్నాడని అన్నారు. అతనిని పలకరించగా తన పేరు ఊటుకూరు ప్రభాకర్ అని, తెనాలి పట్టణంలోని చెంచుపేటకు చెందిన వ్యక్తిగా చెప్పుతున్నాడని అన్నారు. రోడ్డు ప్రమాదానికి గురికావడం వలన కాళ్లు, చేతులు దెబ్బతిన్నాయని చెప్పినట్లు వివరించారు. తనకి భార్య, పిల్లలు లేరని చెప్పినట్లు తెలిపారు. గతంలో వస్త్ర వ్యాపారంలో అనుభవం ఉన్నట్లు చెప్పారని పేర్కొన్నారు. 13న ఉదయం 7గంటలకు ఆ వృద్ధుడిని నిర్మల హృదచ ఆశ్రమంలో చేర్పించినట్లు తెలిపారు. సాంబశివరావు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అత్తోట డేవిడ్, రవి, పచ్చల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి, ముగ్గురికి గాయాలు



ప్రమాద స్థలంలో మృతి చెందిన బాలిక

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని జాతీయ రహదారి నుండి రామన్నపేట పంచాయితీ రావుపేట వై జంక్షన్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో 12ఏళ్ల బాలిక మృతి చెందినది. ఖాజీ పాలెం మండలం పిట్టువారిపాలెంకు చెందిన టంగు వెంకటేశ్వర రెడ్డి అతని భార్య లలిత కొంతకాలం నుండి చిన్న గంజాం రొయ్యల చెరువుల వద్ద పని చేస్తూ ఉన్నారు. లలిత వాడరేవులో ఉన్న తన తమ్ముడికి రాఖీ కట్టి తిరుగు ప్రయాణంలో బైపాస్‌లోని వై జంక్షన్ వద్ద చేరుకునే లోపు ఒంగోలు నుండి చీరాల వైపు వస్తున్న కారు డ్రైవర్ నిద్ర మత్తులో బైకుపైకి దూసుకు వచ్చినట్లు పోలీసులు తెలిపా రు. ప్రమాదంలో టంగు నంది ని (12) అక్కడికక్కడే మృతి చెందారు. వెంకటేశ్వ రరెడ్డి, లలిత, టంగు రేణుక దేవికి తీవ్ర గాయాలయ్యాయి. గాయ పడ్డ క్షతగాత్రులను చీరాలలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. నందిని చిన్నగంజాం జడ్పీహెచ్ హైస్కూల్లో 6వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు.



దీక్షలు చేస్తున్న దళిత ఐక్యవేదిక కార్యకర్తలు

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా దీక్షలు

ప్రజాశక్తి - బాపట్ల

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా దళిత, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఎస్‌సి వర్గీకరణతో మాలలకు అన్యాయం చేసేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. దీక్షల్లో దళిత, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు కాగిత కోటేశ్వరరావు, గుదే రాజారావు, దగ్గుమల్లి శ్రీకర్‌బాబు, తురుమెల్ల అమేశ్వరరావు, కంచర్ల చిట్టిబాబు, దగ్గుమళ్ల శ్యామ్, రేకులుగడ్డ చంద్రశేఖరరావు, సలగల చంటిబాబు, ఏపూరి జోసెఫ్ పాల్గొన్నారు.



సిఐ మహ్మద్‌జానీని కలిసిన మహిళా సిబ్బంది

సిఐకి అభినందనలు

ప్రజాశక్తి - బాపట్ల

నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ జానీని సర్కిల్ పరిధిలోని మహిలా పోలీసు సిబ్బంది సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాఖీ పండుగ సందర్భంగా ఆయనను మహిలా సిబ్బంది అభినందించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని జవ్వలపాలెం 33కెవి సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. మంగళవారం ఉదయం 8నుండి మద్యాహ్నం 12వరకు అంతరాయం కలుగుతుందని ఎఇ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

భట్టిప్రోలు : విద్యుత్తు మరమత్తుల కారణంగా ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ఆంజనేయులు తెలిపారు. రేపల్లె నుండి భట్టిప్రోలుకు విద్యుత్తు సరఫరా అయ్యే ప్రధాన లైన్‌కు మరమత్తులు కారణంగా మండలం మొత్తం సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని వంకాయలపాడు మార్కెట్ యార్డు పక్కనున్న సత్యవేణి గార్డెన్స్‌లో ఈనెల 21న ఉచిత మెగా ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పోలేటి రామారావు కుటుంబ సభ్యులు తెలిపారు. వలేటి సత్యవాణి 4వ వర్ధంతి సందర్భంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇడుపులపాడుకు చెందిన రాధాకృష్ణ ఆయుర్వేద ఆస్పటల్ వైద్యులు రోగులను పరీక్షిస్తారని తెలిపారు. షుగర్, బిపితోపాటు సాధారణ వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు, గుండె సంబంధించిన వ్యాధులను పరీక్షిస్తారని తెలిపారు. పరీక్షల అనంతరం రోగులకు అవసరమైన మందులు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. వైద్యశిభిరం ప్రారంభానికి మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, పర్చూరు శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు తోపాటు న్యాయవాది రావి సత్యనారాయణ పాల్గొంటారని తెలిపారు. పరిసరాల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ర్యాగింగ్ లేని యూనివర్శిటీగా తీర్చిదిద్దుదాం

- ఆంధ్రకేసరి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్.మూర్తి - విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రకేసరి యూనివర్శిటీని ర్యాగింగ్ భూతం లేని సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలని ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి తెలిపారు. స్థానిక ఆంధ్రకేసరి యూనివర్శిటీ సమావేశపు హాలులో సోమవారం జాతీయ యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమా వేశానికి ఏకెయు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ అధ్యక్షత వహిం చారు. వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు, మనో విజ్ఞాన వైద్యులు చెబుతున్న విషయాల ను దృష్టిలో ఉంచుకొని మహి ళలు, సున్నితమైన మనస్తత్వం కలిగిన బాలికల పట్ల అసభ్య ప్రవర్తన చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజమోహన్, ఏకెయు స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ అంచుల భారతీదేవి మాట్లాడారు. యూనివర్శిటీ పరిధిలో వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం